

## సీఎం సహాయనిధి కొండంత అండ

మియాపూర్, నవంబర్ 4: సీఎం సహాయనిధి పథకం పేదలకు కొండంత అండగా నిలుస్తున్నదని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ కాలనీకి చెందిన రుబీనా బేగంకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన రూ.60వేల ఆర్థిక సాయం చెక్కును పీఏసీ చైర్మన్ గాంధీ సోమవారం తన నివాసంలో అందించారు. ఈ కార్యక్రమంలో రాజు, రవీందర్, ప్రసాద్, కాశీనాథ్, మల్లేశ్, రాజు, శశాంక్, పవన్, శ్రావణి పాల్గొన్నారు.



## టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడికి శుభాకాంక్షలు

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గం చైర్మన్‌గా నియమితులైన బీఆర్‌నాయుడికి పుష్పగుచ్ఛాన్ని అందించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కాలనీ మిత్రమండలి సభ్యులు కట్టా నర్సింగరావు, షెక్ సత్తార్, కొండూరి నారాయణరాజు, కొల్లూరి శ్రీనివాస్, సిరిపురం మధు, ముప్పాళ్ల సాంబశివరావు, దొడ్డి రంగస్వామి, ఆళ్ల నాగార్జున, కోటి తదితరులు ఉన్నారు.

*– కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 4*

## కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభం

మియాపూర్, నవంబర్ 4: ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ మహాత్మాగాంధీ నగర్‌లో రూ.50లక్షలతో నిర్మించనున్న కమిటీ హాల్ పనులను సోమవారం కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాండు, ప్రదీప్‌రెడ్డి, మున్నా, వెంకట్, ఇంద్రసేన, శ్రీనివాస్, పోశెట్టి, పద్మయ్య, గణేశ్, సతీశ్, నాగరాజు, ప్రేమ్‌చంద్, రాజు, సుమిత, ఏఈ రాజీవ్, రవికుమార్ పాల్గొన్నారు.

## మ్యాన్ హోళ్లను ఎప్పటికపుడు శుభ్రం చేయాలి

మియాపూర్, నవంబర్ 4: హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యను అధికారులతో కలిసి కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మ్యాన్‌హోళ్లను ఎప్పటికపుడు శుభ్రం చేయాలని, మురుగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలన్నారు. ఓంప్రకాశ్, మహదేవ్, నిరంజన్ గౌడ్ పాల్గొన్నారు.



## గంధం మహోత్సవంలో కూన శ్రీశైలంగౌడ్

దుండిగల్, నవంబర్ 4: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని హెచ్ఎంటీ మెయిన్ రోడ్డులోని దర్గాలో సయ్యద్ ఖాజా భాయ్ ఆధ్వర్యంలో జరిగిన గంధం మహోత్సవంలో ముస్లిం సోదరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సయ్యద్ ఇబ్రహీం, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఖాజామియా షాకీర్, మహమ్మద్ షరీఫ్, లక్ష్మినారాయణ, సయ్యద్ ఇమ్రాన్, మహమ్మద్ అలీ నవాజ్, ముంతాజ్‌గౌస్, ఇబ్రహీం పాల్గొన్నారు.

## ఎస్‌జేడబ్ల్యూహెచ్‌ఆర్‌సీ రాష్ట్ర చైర్మన్‌గా డా.ఎల్.నర్సింగరావు



కుత్బుల్లాపూర్, నవంబర్ 4: సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా డా.లోయపల్లి నర్సింగరావును అధికారికంగా నియమిస్తున్నట్లు జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్‌కుమార్ ప్రకటించారు. సోమవారం కొంపల్లిలోని కాస్‌హోటల్‌లో కౌన్సిల్ సమావేశంలో జాతీయ సెక్రటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియన్ చైర్మన్ డా.గంప మనుమాగౌడ్, వైస్ చైర్మన్ డా.తిరుమలరావు, వర్కింగ్ కమిటీ చైర్మన్ నోముల సంపత్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సేనాపతి, రాష్ట్ర వైస్ చైర్మన్ కస్తూరి లక్ష్మారెడ్డి, హైదరాబాద్ సిటీ డైరెక్టర్ మాలెపు నారాయణ, సాప పాండరి, ఆయా జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీసీఆర్‌టీలో అలరించిన తోలుబొమ్మలాట

మాదాపూర్, నవబంర్ 4: ప్రాచీన కళారూపం తోలుబొమ్మలాటలు ప్రదర్శించిన విద్యార్థులు సందర్శకులను విశేషంగా అలరించారు. మాదాపూర్‌లోని సీసీఆర్‌టీలో రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ 2024 పేరిట ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు ప్రతిభ చాటారు. న్యూ హఫీజ్‌పేట్ మహ భాష్యం స్కూల్ విద్యార్థులు జియా తాజ్మీన్, ప్రయాశీల ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ విభాగంలో జిల్లా పరిషత్ హై స్కూల్ రాయదుర్గం పదో తరగతి విద్యార్థిని తాజీన్ థియేటర్ విభాగంలో రంగారెడ్డి జిల్లాకి ప్రతినిధ్యం వహిస్తూ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో మూడో బహుమతి గెలుచుకున్నారు. దీంతో డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ రాజీవ్ వారిని అభినందించారు.

## కార్తికమాసం తొలి సోమవారం ప్రత్యేక పూజలు

దుండిగల్/బాలానగర్/మూసాపేట, నవంబర్ 4: కార్తికమాసం తొలి సోమవారం సందర్భంగా కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పరిధిలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామునుంచే భక్తులు పెద్ద ఎత్తున రావడంతో ఆలయం వెలుపల భారీ క్యూలైన్లు వెలిశాయి. పరిసరాలు శివనామ స్మరణతో మార్మోగాయి. స్వామివారికి వేదపండితులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, పండాల సతీశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మహాన్యాస పూర్వక రుద్రభిషేకం, క్షీరాభిషేకం చేశారు.



నేతాజీ పార్కులో సమస్యలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, అధికారులు




ఎమ్మెల్యే కృష్ణారావును సన్మానిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

# అధికారుల నిర్లక్ష్యం.. అభివృద్ధి పనుల్లో జాప్యం

- పార్కు అభివృద్ధి పనులను పూర్తి చేయండి
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 4: అధికారుల నిర్లక్ష్యంతో.. అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ రెండవ రోడ్డు నేతాజీ పార్కు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేపీహెచ్‌బీ కాలనీలో ఖాళీ స్థలాలను పార్కులుగా, క్రీడా ప్రాంగాణాలుగా తీర్చిదిద్దడం జరిగిందని, దీనిలో భాగంగా నేతాజీ పార్కు అభివృద్ధి ప్రారంభించగా.. రెండు సంవత్సరాలు గడుస్తున్న పనులు పూర్తి కాలేదన్నారు. జీహెచ్ఎంసీ, ఇతర విభాగాల అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల పార్కు అభివృద్ధి పనులు ఆలస్యంగా సాగుతున్నాయన్నారు. పార్కులో పారిశుధ్యం, ఎలక్ట్రిసిటీ, ఇంజినీరింగ్ విభాగాలను చెందిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పార్కులో వాకింగ్‌ట్రాక్ సరిగా లేదని, విద్యుత్ వీధి దీపాలు లేవని, పార్కులో చెత్తాచెదారం పేరుకుపోతుందన్నారు. పార్కు అభివృద్ధి పనుల్లో పెండింగ్ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. పార్కు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అధికారులు బాధ్యతగా పనిచేయాలని, ఆయా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, కో-ఆర్డినేటర్ సతీశ్‌ఆరోరా, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, జీహెచ్‌ఎంసీ ఈఈ శ్రీనివాస్, డీఈ శ్రీదేవి, ఏఈ శ్రీనివాస్, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ పద్మనాభం, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు ఉన్నారు.

### బీఆర్‌ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే

కేపీహెచ్‌బీ కాలనీ బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పీపీరావును కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు. సోమవారం కాలనీలోని వారి నివాసానికి వెళ్లి పీపీరావు సతిమణి పార్వతికి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీశ్‌ఆరోరా, బీఆర్‌ఎస్ పార్టీ నేతలు రాజేశ్‌రాయ్, పాతూరి గోపి, తిరుపతిరావు, రంగమోహన్, నాగేశ్వర్‌రావు ఉన్నారు.

### ఓల్డ్‌బోయిన్‌పల్లిలో అలయ్ బలయ్..

బాలానగర, నవంబర్ 4: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. సోమవారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి శాంతినికేతన్ కాలనీలోని రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అలయ్ బలయ్ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో నరేందర్‌గౌడ్, కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్, ఇర్ఫాన్, హరినాథ్, రాజుగౌడ్, బాలరాజు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తెలిపారు.

## ఉచిత శిక్షణ అభినందనీయం

జగద్గిరిగుట్ట, నవంబరు 4: ప్రభుత్వ విద్యార్థులకు చేయూత నివ్వడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు సుభాష్ చంద్రబోష్ తెలిపారు. పదోతరగతి పరీక్షల నేపథ్యంలో జగద్గిరి గుట్ట ఉన్నత పాఠశాలలో జితేందర్ హ్యాండ్‌రైటింగ్ అకాడమీ నిర్వాహకులు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. శిక్షణ ఇస్తున్న చేతిరాత నిపుణుడు వంపు మల్లయ్యను ఆయన అభినందించారు.

## నేడు ఇన్‌కాయిస్‌లో సునామి మాక్ ఎక్సర్‌సైజ్

దుండిగల్, నవంబర్ 4: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్ సమీపంలోని భారతజాతీయ మహాసముద్ర సమాచార సేవాకేంద్రం(ఇన్‌కాయిస్)లో మంగళవారం 'సునామి మాక్ ఎక్సర్‌సైజ్' అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. హిందూ మహాసముద్రంలో సునామి సంబంవించి 20 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా 'జాతీయ విపత్తు నిర్వహణ అధారిటీ'(ఎన్‌డీఎంఏ)తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మహిళా కార్మికులకు అండగా..

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 4: పారిశ్రామిక వాడలో పనిచేసే మహిళా కార్మికులకు అన్యాయం జరిగితే.. వారికి అండగా నిలబడి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నాడు. బాలానగర్ పారిశ్రామిక వాడ మాధవినగర్‌లోని పావి ప్రెస్ టూల్స్ వర్క్‌షాప్‌లో రూప అనే కార్మికురాలు... కంపెనీలో పనిచేస్తుండగా ఆమె చెతికి చెందిన రెండు వేల్లు(ఫింగర్స్) పూర్తిగా కట్‌అయి పోయాయి. వెంటనే ఆమెను వైద్యశాలకు తీసుకెళ్లి వైద్యం చేయించారు. కాగా... బాధిత కార్మికురాలికి నష్టపరిహారం ఇవ్వడానికి వర్క్‌షాప్ యాజమన్యం నిర్లక్ష్యం చేసింది. బాధితురాలు కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించగా... వెంటనే వర్క్‌షాప్ యాజమాన్యంతో మాట్లాడి.. బాధిత కార్మికురాలికి రూ.66 వేల నష్టపరిహారం డబ్బులను ఇప్పించాడు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

దుండిగల్, నవంబర్ 4: అదృశ్యమైన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో శవమై తేలిన ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌కుంటకు చెందిన కడమంచి రమేశ్(35) భార్య, పిల్లలతో కలిసి వారం రోజుల క్రితం నగరానికి వలసవచ్చి దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సారేగూడెంలో టెంట్‌వేసుకుని నివాసముంటున్నాడు. స్థానికంగా ఎల్ఈడీ బల్బ్‌లను విక్రయిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం బయటకు వెళ్లిన రమేశ్ తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం సారేగూడెం సమీపంలోని జీపీఆర్ లే అవుట్ కాలనీలోని చెట్ల పొదల్లో ఓ వ్యక్తి మృతదేహం పడిఉన్నట్లు పోలీసులకు సమచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా మృతుడు రమేశ్‌గా గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బైక్‌పై విన్యాసాలు.. ముగ్గురి అరెస్ట్

శేరిలింగంపల్లి, నవంబర్ 4: బైక్‌పై పటాకులు కాల్చిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ వెంకన్న కథనం ప్రకారం.. మాదాపూర్ కేబుల్ బ్రిడ్జిపై కేటీఎం బైక్‌పై పటాకులు కాలుస్తూ విన్యాసాలు చేస్తూ సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో ఇటీవల దీపావళి పండుగకు సంబంధించినది కాదని, గత సంవత్సరం నవంబర్‌లో తీసినదిగా రాయదుర్గం పోలీసులు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి నగరంలోని ఘట్‌కేసర్ ప్రాంతానికి చెందిన షమీర్, ఇన్‌స్టాగామ్‌లో సదరు వీడియో అప్‌లోడ్ చేసిన రామంతాపూర్‌కు చెందిన షాబాజ్, షమీర్ స్నేహితుడు కేటీఎం బైక్ యజమాని మరోకరిని మొత్తం ముగ్గురిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదకర స్థాయిలో వీడియోలు చిత్రీకరిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తూ రద్దీ రహదారులపై విన్యాసాలు చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. తాజాగా బైక్‌పై విన్యాసాలు చేస్తూ ఓ యువకుడు డ్రైవింగ్ చేస్తుంటే మరో యువకుడు వెనకాల కుర్చుని పటాకులు షాట్స్ కాల్చుతున్న మరో వీడియో వైరల్‌గా మారిందని నిందితులను త్వరలో గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్..

దుండిగల్, నవంబర్ 4: పేకాట శిబిరంపై సూరారం పోలీసులు దాడులు నిర్వహించి.. పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గాజులరామారం దేవేందర్ నగర్ పరిధి బతుకమ్మ బండలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో.. ఎస్ఐ కుమారస్వామి తన సిబ్బందితో కలిసి పేకాటాడుతున్న శిబిరంపై దాడి చేసి 9మంది పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. వారి నుంచి రూ.88,400, 5 ప్లేయింగ్ కార్డుల సెట్లుతో పాటు 8 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పేకాట ఆడుతున్న శామంతుల శ్రీనివాస్ (54), శరణప్ప (43), పాలపు దేవయ్య (45), చాకలి సంతోష్ (33), పోలీ కిరణ్ కుమార్ (33), ఎట్కార్ (52), మేకలకడి శివ కుమార్ (32) మేకల నరేశ్ (33), కృష్ణారావు (39)ను సూరారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



అవంతినగర్ ఈస్ట్ కాలనీలో సదర్ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, తదితరులు

# వైభవంగా సదర్ సమ్మేళనం



సదర్ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తదితరులు



మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆహ్వానిస్తున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులు

మూసాపేట, నవంబర్4: దీపావళి సందర్భంగా మూసాపేట డివిజన్ పరిధి అవంతినగర్ ఈస్ట్ కాలనీలో యాదవ సోదరులు సదర్ సమ్మేళనాలను ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, యువకుల నృత్యాలు, దున్నపోతుల విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. శశి యాదవ్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ సదర్ వేడుకలకు హాజరయ్యారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరుపతి, ధర్మయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### యాదవుల సంస్కృతికి ప్రతీక సదర్

దుండిగల్, నవంబర్ 4: యాదవుల సంస్కృతికి సదర్ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. నిజాంపేట్ బస్‌స్టాండ్ చౌరస్తా వద్ద సోమవారం రాత్రి జరిగిన సదర్ సమ్మేళనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు కుమార్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు సురేశ్‌యాదవ్, జగదీశ్ యాదవ్, యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

### సదర్ ఉత్సవాలకు తలసానికి ఆహ్వానం

జగద్గిరిగుట్ట, నవంబర్ 4: అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 10న జగద్గిరిగుట్టలోని చివరి బస్‌స్టాప్ వద్ద జరిగే సదర్ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరుతూ సోమవారం కుత్బుల్లాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్ సోమవారం మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా యాదవ సోదరులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ఉత్సవాలను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సమ్మయ్య యాదవ్, జగదిశ్‌యాదవ్, కుమార్‌యాదవ్, రాజునేత, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 28 ఫిర్యాదులు...

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 4: కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 28 ఫిర్యాదుల వచ్చినట్లు జడ్సీ అపూర్వ్‌చౌహాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణిలో 28 ఫిర్యాదులకు గాను.. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 22 ఫిర్యాదులు, ఇంజినీరింగ్ విభాగానికి 5 ఫిర్యాదులు, పార్కులకు సంబంధించి 1 ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ఆయా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుకునేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, యూబీడీ డీడీ పద్మనాభం, ఈఈ గోవర్ధన్‌గౌడ్, ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గాజులరామారం సర్కిల్‌లో..

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్-గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు పలు సమస్యలపై డీసీలు మల్లారెడ్డి, నర్సింహకు ఫిర్యాదులు చేశారు.

### ప్రజావాణి వినతులపై తక్షణ చర్యలు..

మియాపూర్: ప్రజావాణిలో తమ సమస్యలపై ప్రజలు ఇచ్చే వినతులపై తక్షణ చర్యలు తీసుకోవాలని చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి రెండు వినతులను డీసీ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, ఈఈ కేవీఎస్ఎన్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### పెండింగ్ సమస్యలు పరిష్కరించండి..

బాలానగర్: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం మూసాపేటలోని జడ్సీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

## దూలపల్లి రోడ్డు వెడల్పును త్వరితగతిన చేపట్టాలి

- అసంపూర్తిగా నిత్యం ప్రమాదాలు
- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి

కుత్బుల్లాపూర్, నవంబర్ 4: కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి నుంచి బహదూర్‌పల్లికి హెచ్ఎండీఏ ద్వారా 100 ఫీట్ల వెడల్పుతో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని, త్వరితగతిన పూర్తి చేసి ప్రమాదాలని నివారించాలని కోరుతూ కొంపల్లి మాజీ సర్పంచ్ జెమ్మి దేవేందర్ సోమవారం మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాజేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. వంద ఫీట్ల వెడల్పుతో హెచ్ఎండీఏ నేతృత్వంలో జరుగుతున్న దూలపల్లి రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా కొన్ని నిర్మాణాలు అలాగే మిగిల్చారన్నారు. దీనికి తోడు రోడ్డు మధ్యలో వెడల్పు పనులు అసంపూర్తిగా వదిలేయడంతో ఆ ప్రాంతం గుండా నిత్యం ట్రాఫిక్ సమస్యతో పాటు అనేక రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డు వెడల్పు పనులను సకాలంలో పూర్తి చేసేలా తగు చొరవ తీసుకోవాలని కోరారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

దుండిగల్, నవంబర్ 4: ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని గుండిమైసమ్మ -దుండిగల్ మండలం సీఐటీయూ కన్వీనర్ బొడిగె లింగస్వామి అన్నారు. సోమవారం గండిమైసమ్మ,పరిసర ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలామంది యువకులు చదువుకుని ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో ఆటోలు నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని, అయినప్పటికీ ప్రభుత్వం నుంచి వారికి ఎలాంటి సహకారం అందడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆటో డ్రైవర్లకు అనేక వాగ్దానాలు చేసిందని, ఆ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సమస్యలపై ఈనెల 5న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు భిక్షపతి, ముజాహిద్, శంకర్ నాయక్, నాగరాజు, వెంకటేశ్, నవీన్, వెంకటేశ్‌గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.



## నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా

దుండిగల్, నవంబర్ 4: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు, సంక్షేమసంఘాల నేతలు, యువజన సంఘాల సభ్యులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు.



## శ్మశానవాటిక ఏర్పాటుకు మేయర్‌కు వినతి

దుండిగల్, నవంబర్ 4: శ్మశానవాటిక ఏర్పాటుకు కృషి చేస్తానని నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రగతినగర్‌కు చెందిన ఆల్విన్ పరిశ్రమ మాజీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వీర్ భగత్ సేవక్ సంఘం సభ్యులు సోమవారం నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డిని బాచుపల్లి హిల్‌కౌంటీలోని ఆమె నివాసంలో, అదే విధంగా డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్‌ను ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ప్రగతి నగర్ ప్రజల కోసం వైకుంఠధామం ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నబీ, కృష్ణంరాజు, బలవంత్‌రెడ్డి, నర్సింహులు, సారయ్య, విజయ్ కుమార్, రమేశ్, వీర్ భగత్ సేవక్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ, ట్రెజరర్ శ్రీకాంత్‌రెడ్డి ఆయా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వర్సిటీల వైస్‌చాన్స్‌లర్స్‌కి సన్మానం..



కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 4: జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో బాసర ఆర్‌జీయూకేటీ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ ఏ.గోవర్ధన్, పాలమూరు విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ జీఎన్.శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. సోమవారం వర్సిటీ కళాశాలలోని సీఆర్‌సీ సెమినార్ హాల్‌లో జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్సిటీ రెక్టార్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్‌రావు హాజరయ్యారు. వర్సిటీ కళాశాలలో ప్రొఫెసర్లుగా బాధ్యతలు నిర్వహించిన జీఎన్.శ్రీనివాస్, ఏ.గోవర్ధన్‌ను వర్సిటీ రెక్టార్, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ జీవీ.నర్సింహరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ పద్మావతితో పాటు ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపకులు పుష్పగుచ్ఛాలను అందించి.. శాలువాలతో సన్మానించి.. జ్ఞాపికలను అందజేశారు.

## జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ... సౌత్‌వెస్ట్ కరాటే జట్టు ఎంపిక



కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 4: జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ సౌత్ వెస్ట్ కరాటే జట్లను ఎంపిక చేసినట్లు వర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ తెలిపారు. సోమవారం వర్సిటీలో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులతో పురుషుల, మహిళల జట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కరాటే జట్లు... ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు మధ్యప్రదేశ్ బోపాల్‌లోని ఎల్ఎన్‌సీటీ వర్సిటీలో జరిగే సౌత్‌జోన్ వెస్ట్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనం జరుగుతుందన్నారు.

## వోవీ విజయన్ సాహిత్య పురస్కార వేడుకలు



బాలానగర్, నవంబర్ 4: ఎన్ఎస్‌కేకే హైస్కూలులో వోవీ విజయన్ సాహిత్య పురస్కార వేడుకలు అంబరాన్నంటాయి. సోమవారం పిరోజ్‌గూడ సమీపంలో ఎన్ఎస్‌కేకే హైస్కూల్‌లో చైర్మన్ థామస్, సెక్రటరీ బాబు ఉన్నున్నీల ఆధ్వర్యంలో నిర్వహించిన వోవీ విజయన్ సాహిత్య పురస్కార వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ కొలకలూరి ఇనాచ్, గౌరవ అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ గ్రహీత నిఖిలేశ్వర్, ప్రముఖ రచయిత సాహిత్య అకాడమీ సభ్యులు కేపీ రామనున్నీ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ గ్రహీత ఈవీ రామకృష్ణన్, సాహిత్య పురస్కారం కన్వీనర్ కేఎన్ గోపీనాథన్ చారీ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆలరించాయి. అనంతరం కార్యక్రమాలకు హాజరైన ముఖ్యఅతిథులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

దుండిగల్, నవంబర్ 4: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 9వ వార్డు ఇందిరానగర్ కాలనీలో 15 రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక కౌన్సిలర్ బండారి మహేందర్ యాదవ్ సోమవారం పలువురు కాలనీవాసులు, మహిళలతో కలిసి దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ సత్యనారాయణరావు, అదే విధంగా జలమండలి అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు.

## మౌలిక వసతులు కల్పించాలని వినతి

శేరిలింగంపల్లి, నవంబర్ 4: గుల్‌మోహర్ పార్క్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌కు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఖాసీం, ఉపాధ్యక్షులు మోహన్‌రావు, ప్రభాకర్ చారి, సభ్యులు షకీల్, నరసయ్య పాల్గొన్నారు.